సమాచారం

కూరగాయల ధరలు



శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో .. టమాట 15, పచ్చిమిర్చి 40–50, బెండ 35, కాకర 50, దొండ 25, దోస 35, ఆలు 25, చామ 70, కీర 25, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 65, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 20, క్యారెట్ 35, చిక్కుడు 65, ఉల్లి 100 (5 కేజీలు), ములక్కాయలు (3) 10 ,క్యాలీఫ్లవర్ (1) 30 సొరకాయ (కేజీ) 20, అల్లం 150, వెల్లుల్లి 120.

అందరికీ నెగిటివ్



పటాన్‌చెరుటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు కొనసాగుతున్నాయి. గురువారం 13 మందికి కొవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా, అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకుడు మనోహర్ తెలిపారు.ఆర్టీపీసీఆర్ టెస్టులు 11 మందికి చేశామన్నారు.

టీఎస్ ఆర్టీసీ కార్గో సేవలు

రాయదుర్గం: తక్కువ సమయం, భద్రంగా లాజిస్టిక్ సేవలు (కార్గో, పార్సిల్స్, కొరియర్) విభాగం ద్వారా సేవలను అందించేందుకు గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో ఏర్పాట్లు చేసింది. లాజిస్టిక్ ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రలలోని అన్ని ప్రధాన నగరాలకు పార్సిల్స్ , కొరియర్ పంపడానికి ఏర్పాట్లు చేశారు. మరిన్ని వివరాలకు హెచ్‌సీయూ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజేందర్‌రెడ్డి ఫోన్ నంబర్ 9849567204, 9652267204లో సంప్రదించవచ్చని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.

24 గంటలు వైద్యం అందించే ఆసుపత్రులు

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో 24 గంటల పాటు ప్రజలకు వైద్యం అందించే ఆసుపత్రుల వివరాలు..

హైలైఫ్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్	88852 62138
శ్రీకర హాస్పటల్	040 4747 0000
ప్రణామ్ హాస్పటల్	040 2304 2777
హీలెక్స్ ఆసుపత్రి	040 4200 7070
లక్ష్మి చిల్డ్రన్ ఆసుపత్రి	040 2303 9733
అంకుర చిల్డ్రన్ ఆసుపత్రి	040 4939 9999
ఉద్భవ ఆసుపత్రి	040 6782 0172
సిద్దార్థ ఆసుపత్రి	79933 33301

‘షీటీమ్స్’కు ఫిర్యాదు చేయాలంటే..

గచ్చిబౌలి: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయాలంటే .. ఈ నంబర్లకు వాట్సప్ ద్వారా, లేదా ఫోన్ చేసి అయినా ఫిర్యాదు చేయవచ్చు.

- సైబరాబాద్ షీ టీమ్స్‌కు సందేశాలు పంపాల్సిన నంబర్.. 9490617444
- బాలానగర్: 9490617 349
- ఐటీకారిడార్: 9490617352
- మాదాపూర్: 8333993519
- కూకట్‌పల్లి: 9493626811
- జగద్గిర్‌గుట్ట: 9493624561
- మియాపూర్: 9491051421
- పేట్ బషీరాబాద్: 7901114137
- శంషాబాద్: 9490617354
- డయల్ 100 కూడా చేయవచ్చు.

‘సంత’ జరిగే ప్రాంతాలు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలోని గచ్చిబౌలి జీపీఆర్‌ఏ క్వార్టర్స్, మైత్రినగర్ మంజీరారోడ్డులో శుక్రవారం సంత నిర్వహిస్తారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సంత కొనసాగుతుంది. ఈ సంతలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, దుస్తులు, ఇతర వస్తువులు లభిస్తాయి.

నేడు ‘టై యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్’ ఫైనల్ పోటీలు

గచ్చిబౌలి: టై యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (టీఐవై) గ్రాండ్ ఫినాలే కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 9–12 తరగతుల నుంచి హైస్కూల్ విద్యార్థులు లేదా తత్సమాన కళాశాల విద్యార్థులకు నిర్వహించే పోటీ. ఇందులో పాల్గొనే వారికి తరగతి గది సెషన్‌లు, మార్గదర్శకత్వం, వ్యాపార ప్రణాళిక తదితరాల్లో శిక్షణ నిచ్చి పోటీలకు సమాయత్త పరిచే టై గ్లోబల్ చొరవగా చెప్పవచ్చు. ఈ ఏడాది టై హైదరాబాద్ 14 మంది విద్యార్థులను ఎంపిక చేసి 4 టీమ్‌లుగా ఏర్పాటు చేసింది.

క్లుప్తంగా

యమహా షోరూం ప్రారంభం

మియాపూర్ : మియాపూర్ మదీనాగూడలో బ్లూస్క్వేర్ వర్క్‌షాప్ యమహా షోరూమ్‌ను ఇండియా యమహా మోటార్ డైరెక్టర్ కవాయ్ హిడెపూమి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమంలో మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్,డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, షోరూం నిర్వాహకులు మోహన్‌రాజు మహేష్, సత్యనారాయణ, రాజ బహదూర్, కళ్యాణ్, విక్రాంత్ ఉన్నారు.



హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్ భవనం



టీవర్క్స్ భవనం

అద్దాల మేడలు..అందమైన రోడ్లు

వావ్ నాలెడ్జి సిటీ

రాయదుర్గం: నాడు భారీ బండరాళ్లు.. మట్టితో కూడిన గుట్టలు, ఎత్తుపల్లాలున్న ప్రాంతం. ఇప్పుడు అద్దాల మేడలు, అందమైన రోడ్లకు నిలయమై ‘హైదరాబాద్ నాలెడ్జి సిటీ’గా మారింది. నెమళ్లు, ఇతర పక్షులకు స్థావరంగా కొనసాగిన ఈ ప్రాంతం చుట్టూరా ఐటీ, ఇతర సంస్థలు నెలకొనడంతో రూపురేఖలు మారిపోయాయి. మొదటగా బయోడైవర్సిటీ పార్కును 15 ఎకరాల్లో ఏర్పాటు చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యం , వంతెన నిర్మాణం, రోడ్ల విస్తరణతో దశ తిరిగిపోయింది. టీహబ్, టీవర్క్స్, ఇతర బహుళ అంతస్తుల అద్దాల మేడలతో కళకళలాడుతోంది.

మౌలిక వసతులు కల్పించిన టీఎస్ఐఐసీ

- రాయదుర్గంలోని సర్వేనంబరు 83లో భూమిని ప్రభుత్వం, టీఎస్ఐఐసీ కలిసి ‘హైదరాబాద్ నాలెడ్జిసిటీ’గా నామకరణం చేసింది.
- ఆ తర్వాత పూర్తి స్థాయి మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. రూ.73 కోట్ల వ్యయంతో రోడ్ల విస్తరణ, వైట్‌టాపింగ్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నారు.
- ఈ భూమిలోనే ని భారీ గుట్టపై నుంచి పాత ముంబయి రోడ్డును కలుపుతూ రూ.18 కోట్ల వ్యయంతో కొత్త రోడ్డు, రూ.275 కోట్ల వ్యయంతో హైదరాబాద్ నాలెడ్జి సిటీ కూడలిలో ఫ్లైఓవర్ నిర్మించారు.
- దుర్గంచెరువుపై ఆకట్టుకునే తరహాలో వంతెన నిర్మాణం చేసి హైదరాబాద్ నగరానికే మరో హైలెట్‌గా నిలిచేలా చేశారు.
- హైదరాబాద్ నాలెడ్జిసిటీకి చేరువలో మెట్రో స్టేషన్ నిర్మాణంతో రాకపోకలు సులువయ్యాయి.
- దేశంలోనే అతిపెద్ద ఇంక్యుబేషన్ సెంటర్‌గా టీహబ్ ఫేజ్–2, టీవర్క్స్ నిర్మాణంతో ఇక్కడి పరిస్థితులు వేగంగా మారిపోయాయి.



ఎత్తైన భవనాలు

ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



చిన్నారుల తల్లిదండ్రులతో నీలం మధు

పటాన్‌చెరు టౌన్: ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని చిటుకుల్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రి కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 50మంది ఆడబిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం మంత్రి హరీశ్‌రావు జన్మదినం పురస్కరించుకొని జూన్ 2వ తేదీన 22 మంది ఆడబిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున అందజేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు హెల్త్ ఆఫీసర్ గోపినాయుడు, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డుసభ్యులు, ఏఎన్ఎంలు, ఎన్ఎమ్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్‌కు ప్రతిష్టాత్మక క్వాలిటీ అవార్డ్



క్యూఏఐ క్వాలిటీ అవార్డ్‌ను అందుకుంటున్న ఉచ్ఛ్వాస్ కేర్ చైర్మన్ డాక్టర్ రాంపారావు

గచ్చిబౌలి: క్వాలిటీ అండ్ అక్రిడిటేషన్ ఇనిస్టిట్యూట్ (క్యూఏఐ) ప్రముఖ ఉచ్ఛ్వాస్ ట్రాన్సిషనల్ కేర్‌కు క్వాలిటీ కేర్ అవార్డును అందజేసింది. ట్రాన్సిషనల్ కేర్ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సేవలందించినందుకు ఈ అవార్డు అందజేశారు. ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయిన పేషెంట్లకు గచ్చిబౌలిలో ఉచ్ఛ్వాస్ కేర్‌లో అవసరమైన సంరక్షణ అందిస్తోంది. ఉచ్ఛ్వాస్ కేర్ చైర్మన్ డాక్టర్ రాంపారావు మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా రోగి సంరక్షణ ప్రమాణాలు, సేవలస్థాయిని పెంచుతూ సేవలందిస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరపిస్టులు, ఫిజీషియన్లు, నర్సులు, న్యూట్రీషియన్లు, ఆపరేషన్ బృందాల సేవలను ఆయన అభినందించారు. రిహబిలిటేటివ్ రంగంలో సరికొత్త మార్పులను తీసుకొచ్చామని తెలిపారు.

వ్యర్థాల వృథాను తగ్గించాలి

డాక్టర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

పటాన్‌చెరు టౌన్: మనం వ్యర్థం అనుకునే చాలా పదార్థాలు మరో ఉత్పత్తికి ముడిసరుకు అవుతాయని, ప్రతిపౌరుడు వృథాను తగ్గించేందుకు ప్రయత్నించాలని వాల్యూ అనేబ్లర్ అండ్ సోషల్ ఇంపాక్ట్ ఔత్సాహిక సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ కేశవరపు అన్నారు. రుద్రారంలోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ సైన్స్‌లో గురువారం ‘వెల్త్ అవుట్ ఆఫ్ వేస్ట్’ (చెత్త నుంచి సంపద) పేరిట సంయుక్తంగా నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టిని పునరుత్పాదక ఆర్థిక వ్యవస్థ (సర్క్యులర్ ఎకానమీ) అంటారన్నారు. వ్యర్థాల పునర్వినియోగం (లేదా) పునరుత్పాదకత చేయాలని సూచించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి నగేష సమన్వయంలో సాగిన బృంద చర్చలో రచయిత, వాల్యూ ఎనేబుల్ అండ్ సోషల్ ఇంపాక్ట్ ఔత్సాహికుడు వివేక్ వర్మ, టిప్ సెషన్స్ వ్యవస్థాపకురాలు దివ్య హెగ్డేలు వ్యవస్థాపకుడు, స్టార్టప్‌ల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించారు. కార్యక్రమంలో బీస్కూల్ కేస్ స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్, మేనేజ్‌మెంట్, సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి



ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్‌లోని రిక్షాపుల్లర్స్ కాలనీలో కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని కంటి వెలుగు కేంద్రం రోజు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. రిక్షాపుల్లర్స్ కాలనీ ప్రజలతో పాటు పరిసర ప్రాంతవాసులు కంటి వెలుగును వినియోగించుకోవాలని కోరారు. మెడికల్ హెల్త్ సూపర్‌వైజర్ రవికుమార్, లింగయ్య, లక్ష్మణ్ బాబు, ప్రవీణ్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

పటాన్‌చెరు టౌన్: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రోడ్డు పనులు పూర్తిచేసి, త్వరలోనే అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

నివాళి



మాజీ ఎంపీ నాగభూషణరావుకు నివాళులర్పిస్తున్న సీఆర్ ఫౌండేషన్ సభ్యులు

హఫీజ్‌పేట్ : కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు దాసరి నాగభూషణరావు వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో సీఆర్ ఫౌండేషన్ సభ్యులు, వృద్ధులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి చెన్నకేశవరావు, ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రజిని, జోస్యభట్ల కల్పన, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ కృష్ణకుమారి, వృద్ధాశ్రమ సలహా కమిటి సభ్యులు తుకారాం, డా.సరస్వతి, రాజేంద్రరావు, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పర్సా శ్యాంరావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంరావు మాట్లాడుతూ ఇంతకాలం తనకు సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పావని, సరిత, మాజీ ఉపసర్పంచ్ వాజీద్, నాయకులు ప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ బాలయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తర్వలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు యాదయ్య, ప్రమోద్ గౌడ్, శేషారెడ్డి, ఖలీమ్, చారిలు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై జీహెచ్ఎంసీ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డా.కార్తీక్

మియాపూర్ : అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడాలని చందానగర్ సర్కిల్ –21 అధికారి డాక్టర్ కార్తీక్ తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని అంబేడ్కర్ కళ్యాణ మండపంలో పారిశుధ్య సిబ్బంది, ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ హాజరై గుండె వైఫల్యం చెందినపుడు అత్యవసర పరిస్థితిలో ఏ విధంగా సీపీఆర్ చేయాలో శిక్షణ ఇచ్చారు. బాధితుడి గుండెపై కనీసం 30 సార్లు పంపింగ్ చేయాలని, ముడుచుకుపోయిన మెడను నిటారుగా ఉంచి శ్వాస ఆడే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ అధికారిణి డాక్టర్ పద్మజ, ఉప వైద్యాధికారిణి డాక్టర్ సృజన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్పత్తి పెంపునకు సాంకేతికత దోహదం

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ సత్యనారాయణరావు



అంతర్జాతీయ సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

రాయదుర్గం: నూతన సాంకేతికత, తక్కువ మానవశక్తితో ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతోందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ఎలక్ట్రికల్, మెకానికల్) సత్యనారాయణరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ‘మెకానికల్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, నాణ్యతతో వేగంగా అభివృద్ధి చెందుతున్న ట్రెండ్స్ (ఐఎన్‌సీటీఎఫ్‌ఈఈక్యూ–2కె 23)’ అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ముఖ్యంగా రాష్ట్రంలోని వివిధ సంస్థల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో ‘ఎస్కీ’ ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. సింగరేణి కాలరీస్‌లో ఇంజనీరింగ్, మెటీరియల్స్, సాంకేతికత పరిణామాల ప్రభావం, వివిధ రంగాలలో సాంకేతిక అభివృద్ధి గురించి వివరించారు. డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ(డీఎంఆర్ఎల్) అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ జి అప్పారావు మాట్లాడుతూ డీఎంఆర్ఎల్ పౌడర్ మెటలర్జీరంగంలో అల్లాయ్ స్టీల్స్‌తోపాటు ఇతర వాటి నుంచి క్లిష్టమైన భాగాలను తయారు చేయడానికి అత్యంత అధునాతనమైన, తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతికతలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు బి బ్రహ్మరెడ్డి, డాక్టర్ సీఎస్ కృష్ణప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యానిమల్ కేర్ సెంటర్ తనిఖీ

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి ఎల్లమ్మబండలోని యానిమల్ కేర్ సెంటర్‌ను గురువారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యానిమల్ కేర్ సెంటర్‌లో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి నాలుగైదు రోజులు అబ్జర్వేషన్‌లో ఉంచి వదిలి పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, డిప్యూటి డైరెక్టర్ సుగునందన్ రెడ్డి, డాక్టర్ లింగస్వామి, మేనేజర్ రోహిత్, పార్టీ నాయకులు షౌకత్ ఆలీ మున్నా, మోజెస్, పోశెట్టి గౌడ్, జనయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సరఫరా.. వ్యక్తి అరెస్ట్

8 గ్రాములు ఎండిఎంఏ స్వాధీనం



అబ్బాస్ పటేల్

గచ్చిబౌలి: డ్రగ్స్ సరఫరా చేస్తున్న పూణేకు చెందిన వ్యక్తిని గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయు) మాదాపూర్ బృందం ఈ నెల 26న గచ్చిబౌలిలోని వినాయక్‌నగర్‌లో సోఫిన్ అబ్బాస్ పటేల్(38)ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 8 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకొని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. కాగా డిసెంబర్ 2022లో సైబరాబాద్ పోలీసులు ఛేదించిన సెక్స్‌రాకెట్ కేసులో సోఫిన్ అబ్బాస్ పటేల్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. రెండేళ్లుగా పరారీలో ఉన్న సోఫిన్ డ్రగ్స్ సరఫరా చేస్తూ చిక్కినట్లు గచ్చిబౌలి సీఐ సురేష్ తెలిపారు. ఏఏ రాష్ట్రాలలో డ్రగ్స్ సరఫరా చేస్తున్నారో దర్యాప్తు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో ప్రారంభం



సాక్షి, సిటీబ్యూరో: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో మాదాపూర్లోని శిల్పకళా వేదికలో జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన (నేషనల్ సిల్క్ ఎక్స్పో) ఏర్పాటైంది. టాలీవుడ్ వర్ధమాన నటి లావణ్య రెడ్డి గురువారం ఈ ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యాషన్ డిజైనర్లు చేనేతకే పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ, ప్రదర్శనలో 14 నగరాల చేనేత కళాకారులు తమ సిల్క్, హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ తదితర 50 వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచామని మే 2వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతుందని వివరించారు.

హాస్టళ్లలో భద్రత, శుభ్రతపై అవగాహన



రాయదుర్గం: భారతదేశంలో అతిపెద్ద పీజీ హాస్టల్ ఆన్‌లైన్ ఎకామడేషన్ సైట్ అయిన పేయింగ్ గెస్ట్ ఆన్‌లైన్ (పీజీఓ) ఆధ్వర్యంలో నగరంలోని 500కు పైగా హాస్టళ్ళలో భద్రత, పరిశుభ్రతపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గచ్చిబౌలి డివిజన్‌లోని గౌలిదొడ్డిలో పీజీఓ సర్వీస్ కాంబో అనే హాస్టి లాయల్టీ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని పీజీఓ సీఈఓ హరికృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 100 మంది వరకు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడుకోవాలి

పటాన్‌చెరు: ప్రకృతిని కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద అమీన్పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీయాగానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మనిషి తన స్వార్థం కోసం ప్రకృతిని ధ్వంసం చేయడం వల్ల ఈ అకాల వర్షాలు కురుస్తున్నాయన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే, అది మనల్ని రక్షిస్తుందన్నారు.

విద్యార్థి అదృశ్యం

పటాన్‌చెరు టౌన్: బీఎస్సీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గీతం విద్యార్థి అదృశ్యమైన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అమీన్పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన కుర్మ రాకేష్(21) పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గీతం యూనివర్సిటీలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం కాలేజీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో విద్యార్థికోసం కుటుంబ సభ్యులు తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. కుమారుడు అదృశ్యంపై తండ్రి విఠల్ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కార వేదిక కాలనీ కాంటాక్ట్

భాగ్యనగర్‌కాలనీ: కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్, భాగ్యనగర్ ఫేజ్ 3లలో గురువారం వివిధశాఖల అధికారులతో స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పర్యటించి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ కాంటాక్ట్ ద్వారా కాలనీలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించటం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్టు ఆఫీసర్ ఇంద్రసేన, ఏఈ ప్రశాంతి, వర్కు ఇన్‌స్పెక్టర్లు మహదేవ్, దేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, టౌన్‌ప్లానింగ్ చందు, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేందర్, వీధిలైట్ల సూపర్‌వైజర్ సుధాకర్, లైన్‌మెన్ శివ, ఎస్ఎఫ్ఏ వెంకట్‌రావు, నాయకులు పాల్గొన్నారు.